మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 93
పేజీలు : 3

శుక్రవారం
24.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




జర్నలిజం ఉచిత శిక్షణ

టీ మీడియా (తెలుగు మీడియా) డిజిటల్ ఆధ్వర్యంలో జర్నలిజం వృత్తి శిక్షణ తరగతులు వారం (07) రోజులు పాటు రోజుకు గంట ఖమ్మంలో నిర్వహించబడును.

సిలబస్ : సమాచార సేకరణ, వార్త రచన, పని పద్ధతులు

కనీస విద్యార్హత ఇంటర్ :

ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా 8919710365 కి వాట్సాప్ చేయగలరు.

నోట్ ఎటువంటి ఫోన్ చేయవద్దు, శిక్షణ స్థలం, తేదీ తరువాత తెలియజేస్తాము.

ఇట్లు
టీ మీడియా కుటుంబం

## దేశంలో..
# మనకే అత్యధిక అప్పులు





## ఫస్ట్ ప్లేస్‌లో ఏపీ
## రెండో స్థానం తెలంగాణ

**టీ మీడియా , అక్టోబర్ 23 , ఢిల్లీ బ్యూరో:**
ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతున్న వేళ వారి అవసరాలు కూడా అదేస్థాయిలో పెరుగుతున్నాయి. విలాసవంతమైన జీవితం కోసం డబ్బులను విచ్చల విడిగా ఖర్చు చేస్తున్నారు. ఈ ప్రక్రియ కొవిడ్? తర్వాత నుంచి ఇంకా పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలో ప్రజలు డబ్బుల కోసం అప్పు చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. దీంతో దేశంలోనే అత్యధికంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్? మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది.



2020-21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7 శాతం మంది, తెలంగాణలో 37.2 శాతం మంది అప్పుల్లో చిక్కుకున్నట్లు కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక వెల్లడించింది. ఏపీలో 15 ఏళ్లకు పైబడిన జనాభాలో 92.3 శాతం మంది బ్యాంకింగ్? వ్యవస్థకు అనుసంధానం (ఫైనాన్సియల్? ఇంక్లూజన్) అయ్యారు. ఈ విషయంలో కర్ణాటక (95.9 శాతం) తర్వాతి స్థానంలో ఆంధ్రప్రదేశ్? నిలిచింది.అయితే కర్ణాటకలో 23.2 శాతం మందిపైనే అప్పుల భారం అనేది ఉంది. తెలంగాణలో 86.5 శాతం మందే ఫైనాన్షియల్? ఇంక్లూజన్? పరిధిలో ఉన్నారు. ఈ విషయంలో దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో 14వ స్థానంలో తెలంగాణ ఉంది. మొత్తంగా చూస్తే దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 92.1 శాతం మంది జనాభా ఫైనాన్షియల్? ఇంక్లూజన్? పరిధిలో ఉన్నారు. మిగిలిన 31.8 శాతం మంది అప్పుల్లో చిక్కుకున్నారు. ఈ విషయంలో ఈశాన్య రాష్ట్రాల పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది.

**తక్కువ మంది కుటుంబ సభ్యులపై భారం ఎక్కువ**

ఈశాన్య రాష్ట్రాల ప్రజల్లో 80.2 శాతం మంది ఫైనాన్షియల్? ఇంక్లూజన్? పరిధిలోకి వస్తున్నారు. కేవలం 7.4 శాతం మందికే అప్పులు ఉన్నాయి. ఫైనాన్షియల్? ఇంక్లూజన్? హిందువుల్లో 88.1 శాతం, ముస్లింలలో 80.8 శాతంగా ఉంది. ఈ విషయంలో పురుషుల్లో 89.8 శాతంతో పోలిస్తే మహిళలు(84.5 శాతం) వెనుకబడి ఉన్నారు. అప్పుల ఊబిలో ఓబీసీలు 16.6 శాతం మంది ఎక్కువగా కూరుకుపోయారు. అలాగే గిరిజనులు 11 శాతం మంది తక్కువగా ఉన్నారు. ఎక్కువ మంది సభ్యులు కలిగిన కుటుంబాలపై అప్పుల భారం తక్కువగా ఉండగా, తక్కువ మంది సభ్యులు కలిగిన కుటుంబాలపై అప్పుల భారం ఎక్కువగా ఉంది.

**రుణభారంలో వివిధ రాష్ట్రాల పరిస్థితి**


రాష్ట్రం రుణ ఊబిలో చిక్కుకున్న వారి (శాతం) ఫైనాన్సియల్? ఇంక్లూజన్? (శాతం)ఏపీ 43.7 92.3.తెలంగాణ 37.2 86.5.కేరళ29.9 91.0.తమిళనాడు 29.4 92.0.కర్ణాటక 23.2 95.9.

**అతి తక్కువ రుణభారం ఉన్నవి**

రాష్ట్రం రుణ ఊబిలో చిక్కుకున్న వారు(శాతం) ఫైనాన్సియల్? ఇంక్లూజన్?(శాతం) ఢిల్లీ .4 7.3,ఛత్తీస్?గఢ్ 6.5 91.1,అస్సాం7.180.4,గుజరాత్?7.280.8,ఝార?ండ్?7.586.7.
సామాజిక వర్గాల వారీగా అప్పుల్లో ఉన్నవారు(శాతం) ఫైనాన్సియల్? ఇంక్లూజన్?(శాతం)ఎస్టీ 11.084.5,ఎస్సీ14.6 86.3,ఓబీసీ16.687.5,ఇతరులు 12.5 88.5.కుటుంబాల పరంగా తక్కువ సభ్యులున్నవి : 17.8 89.7,5-7 మంది ఉన్నవి 12.8 85.7,8 మంది కంటే ఎక్కువ ఉన్నవి10.083.4.

# మంత్రి జూపల్లి వర్సెస్ ఐఏఎస్ అధికారి?

**-స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన రిజ్వీ**





**టీ మీడియా , అక్టోబర్ 23 ,హైదరాబాద్ బ్యూరో:**
రాష్ట్రంలో ఎక్సైజ్ హెూలోగ్రామ్ టెండర్ల వ్యవహారంలో చోటు చేసుకున్న పరిణామాలు ఓ సీనియర్ ఐఏఎస్? అధికారి స్వచ్ఛంద పదవీ విరమణకు దారి తీశాయి. ఏడాదికి పైగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రిజ్వీ మధ్య ఈ హెూలోగ్రామ్ టెండర్ల వ్యవహారం నలుగుతూ వస్తోంది. తన ఆదేశాలు అమలు చేయని రిజ్వీపై చర్యలు తీసుకోవాలంటూ ఈ నెల 22వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు మంత్రి జూపల్లి నాలుగు పేజీలతో ఫిర్యాదు లేఖను రాశారు.

**హెూలో గ్రామ్ టెండర్ల ఒప్పందం**

మద్యం సీసాల కదలికను తెలుసుకోవడానికి హెూలోగ్రామ్ లేబుల్స్‌ను వాడతారు. ఇవి మద్యం బాటిళ్లను ట్రాకింగ్ చేయడమే కాకుండా నకిలీ మద్యం విక్రయాలను అడ్డుకునేందుకు, పన్నుల రాబడిని పెంచేందుకు దోహదం చేస్తాయి. 2013 ఆగస్టు 21న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో ఈ హెూలో గ్రామ్ టెండర్ల ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం 2014 జులై 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. 2019 జూన్ 30న ముగిసింది. 2019 జులై 1వ తేదీ నుంచి నూతన ఒప్పందం అమలులోకి రావాల్సి ఉంది. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా అప్పటి నుంచి ఎప్పటికప్పుడు ఆబ్కారీ శాఖ పాత ఒప్పందాన్నే పొడిగించుకుంటూ వస్తోంది. 2022 అక్టోబర్ 15వ తేదీన ఇచ్చిన జీవో ప్రకారం కొత్తగా హెూలోగ్రామ్ టెండర్లు ఖరారు చేయాల్సిందిగా ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గత ఏడాది ఆగస్టు 13వ తేదీన ఎక్సైజ్ కార్యదర్శి రిజ్వీని ఆదేశించారు.

**నిపుణుల కమిటీ ఏర్పాటు**

తర్వాత గత ఏడాది సెప్టెంబర్ 24న ఈ టెండర్లు ఖరారు చేసేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అదే నెల 27వ తేదీన ఆ కమిటీని రద్దు చేశారు. ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండానే తిరిగి అక్టోబర్ 17న నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. డిసెంబర్ 9న మంత్రిని కాదని, ఇందుకు సంబంధించిన దస్త్రాలను ముఖ్యమంత్రికి పంపారని జూపల్లి ఇచ్చిన నాలుగు పేజీల ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఏమేం జరిగిందో తేదీలతో సహా ఫిర్యాదు**

ఇది ఆ శాఖ మంత్రి ఆదేశాలను ఉల్లంఘించడమేనని ఆయన ఆరోపించారు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్నందున ముందుకు వెళ్లాలని డిసెంబర్ 14వ తేదీన రిజ్వీని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఈ హెూలోగ్రామ్ టెండర్ల విషయంలో ఎప్పటికప్పుడు కాలయాపన చేసుకుంటూ వస్తున్నారని మంత్రి తేదీలతో సహా ఏమేమి జరిగిందో సవివరంగా ఫిర్యాదులో రాసుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ నాటికి మొత్తం 23 కంపెనీలు హెూలోగ్రామ్ లేబుళ్లు సరఫరా చేసేందుకు టెండర్లు వేశాయి. నిపుణుల కమిటీ ద్వారా ఈ టెండర్లు కొనసాగకపోవడంతో అనేక అనుమానాలకు దారి తీసినట్లు మంత్రి వెల్లడించారు. టెండర్ ప్రాసెస్‌ను ముందుకు తీసుకెళ్లక పోగా, పాత టెండర్‌దారిలోనే ఈ హెూలోగ్రామ్‌లను సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**రిజ్వీ అఖిల భారత సేవల నియమావళి ప్రకారం**

టెండర్ల విషయాల్లో కానీ, ఆర్థిక అంశాల్లో కానీ నియమాలను కచ్చితంగా పాటించేలా చూడటం ప్రభుత్వ విధానమని, తగిన అధికారం లేకుండా ఏ కాంట్రాక్టర్‌ను కొనసాగించడానికి వీలు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. శాఖ మంత్రిగా తన ఆదేశాలను పాటించకపోవడం దుష్ప్రవర్తన కిందకు వస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానంగా రిజ్వీ అఖిల భారత సేవల నియమావళి ప్రకారం, ప్రజా ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు.

**తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు**

పౌర సేవకుడిగా పదవిని దుర్వినియోగం చేశారని, నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారన్నారు. చట్టబద్ధమైన ఆదేశాలను అమలు చేయడంలో వైఫల్యం చెందారని, అంకిత భావంతో విధులను నిర్వర్తించడంలో వైఫల్యం చెందారని ఫిర్యాదులో రాసుకొచ్చారు. జవాబుదారీతనం లేకుండా వ్యవహరించారని, విధుల పట్ల అంకిత భావం లేదని ఆ అధికారి వైఫల్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు మంత్రి ఫిర్యాదు చేశారు.

**ఐఏఎస్? అధికారి స్వచ్ఛంద పదవీ విరమణ**

ఇదిలా ఉండగానే, రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకోవడంతో ఆయన స్థానంలో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా కొనసాగుతున్న రఘునందన్ రావుకు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. మంత్రి ఆదేశాలను లెక్క చేయకపోవడంతో ఇద్దరి మధ్య తలెత్తిన పాలనాపరమైన వివాదం ముదిరి ఏకంగా ఓ సీనియర్ ఐఏఎస్? అధికారి స్వచ్ఛంద పదవీ విరమణ చేసేందుకు దారితీయడం గమనార్హం.

# దుబాయ్ నుంచే సీఎం చంద్రబాబు సమీక్ష

**-అత్యవసర నిధులు మంజూరు**



**టీ మీడియా, అక్టోబర్ 23,అమరావతీ బ్యూరో:**
అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు మూడు రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణ శాఖ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అయితే రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షప్రభావిత జిల్లాలు నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య తదితర జిల్లాల పరిస్థితిపై మంత్రులు, సీఎస్, కలెక్టర్లు, ఆర్టిజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీవర్షాల కారణంగా తీవ్రంగా ప్రభావితం అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు ఎస్డీఆర్ బృందాలను, నెల్లూరు జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తక్షణం మోహరించాలని ముఖ్యమంత్రి సూచనలిచ్చారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు.రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, రహదారులు, భవనాలు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలనీ ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, పిల్లలకు పాలు లాంటి ఆహారపదార్థాలను అందుబాటులో ఉంచాలన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు.తీవ్ర వర్షాల కారణంగా కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని సీఎం అధికారులకు సూచనలు ఇచ్చారు. అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పంట నష్టం జరక్కుండా చూడాలని సీఎం సూచనలిచ్చారు. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహాలతో చెరువులు నింపేందుకు చర్యలు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు.

# భారీ మెజార్టీ కోసం గట్టి ప్రయత్నం

**-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**



**టీ మీడియా , అక్టోబర్ 23 , హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు.నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని, ఇక జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.విజ్ఞులైన జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీ షీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్లో శాంతి భద్రతలను కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో.. పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు%ౌ% హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎమ్మెల్సీ మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, పాల్గొన్నారు.వీరితో పాటు%ౌ% జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. వారిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు.ఈ సమావేశం సందర్భంగా%ౌ% పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో%ౌ% క్షేత్రస్థాయిలో ఇప్పుడిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేత కు ఇంచార్జీలు రిపోర్ట్ చేశారు.పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివృద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనాకాలంలో అమలు చేసిన అభివృద్ధికార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత కేసీఆర్ సూచించారు.



# సిగ్మా గ్యాంగ్ సభ్యుల ఎన్‌కౌంటర్

- ఎన్నికల వేళ నేరపూరిత చర్యల భగ్నం

**టీ మీడియా, అక్టోబర్ 23, ఢిల్లీ బ్యూరో :**
బిహార్‌కు చెందిన ప్రమాదకర సిగ్మా గ్యాంగ్‌లోని నలుగురు గ్యాంగ్‌స్టర్‌లను ఢిల్లీ, బిహార్ పోలీసుల సంయుక్త టీమ్ ఎన్‌కౌంటర్ చేసింది. గురువారం తెల్లవారుజామున ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం తెల్లవారుజామున 2.20 గంటలకు దేశ రాజధానిలోని బహదూర్ షా మార్గ్‌లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ చౌక్, పన్సాలీచౌక్‌లలో పోలీసుల టీమ్, సిగ్మా గ్యాంగ్ సభ్యుల మధ్య తుపాకీ కాల్పులు జరిగాయి. పోలీసుల ఎదురుకాల్పుల్లో రంజన్ పాఠక్ (25), బిమ్లేశ్ మహతో (25), మనీశ్ పాఠక్ (33), అమన్ ఠాకూర్ (21) హతమయ్యారు. వీరిలో అమన్ ఠాకూర్ ఢిల్లీలోని కరవల్ నగర్ వాస్తవ్యుడు. మిగతా ముగ్గురు గ్యాంగ్‌స్టర్‌లు బిహార్‌లోని సీతామర్హివాసులు.



**చుట్టుముట్టగానే కాల్పులు**
అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిహార్‌లో నేరపూరిత చర్యలకు పాల్పడేందుకు సిగ్మా గ్యాంగ్ సభ్యులు కుట్రపన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బిహార్, ఢిల్లీ పోలీస్ క్రైం బ్రాంచ్ సంయుక్త టీమ్‌ను ఏర్పాటు చేసి సిగ్మా గ్యాంగ్ సభ్యుల జాడను గుర్తించారు. పోలీసులు చుట్టుముట్టగానే నలుగురు గ్యాంగ్‌స్టర్‌లు కాల్పులకు తెగబడ్డారు. దీంతో పోలీసులూ ప్రతి కాల్పులు జరిపారు. 15 నిమిషాల పాటు ఇరువైపుల నుంచి కాల్పులు కొనసాగాయి. నలుగురు గ్యాంగ్‌స్టర్లకు బుల్లెట్లతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారిని రోహిణి ఏరియాలోని డాక్టర్ బీఎస్‌ఏ హాస్పిటల్‌లో చేర్పించారు. అయితే అప్పటికే ఆ నలుగురు చనిపోయారని వైద్యులు చెప్పారని పోలీసు అధికార వర్గాలు వెల్లడించాయి. గ్యాంగ్‌స్టర్ల కాల్పుల్లో పలువురు పోలీసులకూ గాయాలయ్యాయి. వారు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

**హత్యల్లో సిగ్మా గ్యాంగ్ పాత్ర**
ఎన్‌కౌంటర్‌లో హతమైన నలుగురు గ్యాంగ్‌స్టర్లు పలు హత్యలు, ఆయుధాలతో బెదిరించి లూటీలకు పాల్పడిన కేసుల్లో వాంటెడ్‌గా ఉన్నారని ఢిల్లీ క్రైం బ్రాంచ్ డీసీపీ సంజీవ్ యాదవ్ వెల్లడించారు. ఈమేరకు అభియోగాలతో బిహార్‌లోని దుమ్రా, చరౌత్, గహ్రా, పూర్ణహియా ప్రాంతాల్లో వారిపై కేసులు ఉన్నాయని తెలిపారు. బిహార్‌లోని బ్రహ్మశ్రీ సేన నాయకులు గణేశ్ శర్మ, మదన్ శర్మ, ఆదిత్యసింగ్‌ల హత్యల్లోనూ సిగ్మా గ్యాంగ్ పాత్ర ఉందన్నారు. ఈ గ్యాంగ్‌స్టర్లు హతం కావడంతో బిహార్, ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో పలు పెద్ద నేరపూరిత చర్యల కుట్రలు భగ్నం అయ్యాయని ఆయన చెప్పారు.

**ఆయుధాలు స్వాధీనం**
ఘటనా స్థలం నుంచి సెమీ ఆటోమేటిక్ జిగానా పిస్టల్ సహా అక్రమ ఆయుధాలు, పెద్దఎత్తున మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ పోలీస్, బిహార్ పోలీస్‌కు చెందిన సీనియర్ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఫోరెన్సిక్, క్రైమ్ సీన్ ఎగ్జామినేషన్ టీమ్‌లను పిలిపించి ఆధారాలను సేకరించారు.

**ఐదుగురు గ్యాంగ్‌స్టర్ల అరెస్ట్**
కోయ్లాంచల్ శాంతి సేన (కేఎస్‌ఎస్) అనే గ్యాంగ్‌కు చెందిన ఐదుగురు గ్యాంగ్‌స్టర్లను ఝార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఒక మహిళ కూడా ఉంది. ఈ గ్యాంగ్ సభ్యుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీనిప్రకారం రాంచీలోని బీఐటీ మెస్రా పోలీసు స్టేషన్ పరిధిలోని చుటు ఓవర్ బ్రిడ్జి సమీపంలో నలుగురు పురుష గ్యాంగ్‌స్టర్లను అదుపులోకి తీసుకున్నారు. రాంచీలోని అర్గోరా పోలీసు స్టేషన్ ఏరియాలో మహిళను అరెస్టు చేశారు. ఆమెను కోయ్లాంచల్ శాంతి సేన నేత సుజీత్ సిన్హా భార్య రియా సిన్హాగా గుర్తించారు. ఈ ఐదుగురి నుంచి పాకిస్థాన్‌లో తయారైన 3 పిస్టల్స్, 7 మేగజైన్లు, 13 కార్ట్ రిడ్జ్‌లు, ఒక ఫోర్ వీలర్, 6 మొబైల్ ఫోన్లు, రూ.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. గత నెలలో రాంచీలోని తుపుదానా పోలీసు స్టేషన్ ఏరియాలో తుపాకీ కాల్పుల ఘటన ఒకటి జరిగింది. ఆ సందర్భంగా పలువురు నేరగాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ కాల్పులకు పాల్పడింది తామేనని అప్పట్లో కోయ్లాంచల్ శాంతి సేన ప్రకటించుకుంది. దీనిపై రాంచీ పోలీసులు దర్యాప్తు చేయగా కోయ్లాంచల్ శాంతి సేన నేత సుజీత్ సిన్హాకు ప్రస్తుతం యూఏఈలో ఉంటున్న గ్యాంగ్‌స్టర్ ప్రిన్స్ ఖాన్‌తో లింకులు ఉన్నట్లు వెల్లడైంది. దీంతో దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు సుజీత్ సిన్హా భార్యను, అతడి




## ఓయూ ఆర్ట్స్ కళాశాల పార్ట్‌టైం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

**టీ మీడియా, అక్టోబర్ 23, ఉస్మానియా యూనివర్సిటీ :**
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని వివిధ విభాగాలలో పార్ట్ టైం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం ఒక ప్రకటనలో తెలిపారు. సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సంస్కృతం, ఫిలాసఫీ తదితర విభాగాలలో పార్ట్ టైం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులైన వారు అర్హులని చెప్పారు. పీహెచ్‌డీ పూర్తి చేసి కానీ, నెట్, సెట్ అర్హత సాధించి గానీ ఉండాలని స్పష్టం చేశారు. ఈ పోస్టుల భర్తీని పూర్తిగా ఉస్మానియా యూనివర్సిటీ నియమ నిబంధనలకు అనుగుణంగా చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు పూర్తి వివరాలతో ఈ నెల 28వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# విజయవాడ టు మచిలీపట్నం

- హైవే విస్తరణకు డీపీఆర్
- ఫ్లైఓవర్లు మర్చిపోయారు

**టీ మీడియా, అక్టోబర్ 23, అమరావతి :**
ఏదైనా హైవేను విస్తరిస్తుంటే మధ్యలో ఉన్న కూడళ్లలో వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరగకుండా పైవంతెనలు (ఫ్లైఓవర్లు) నిర్మిస్తారు. దీనివల్ల భవిష్యత్‌లో వాహన రద్దీ పెరిగినా సరే హైవేపై ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. విజయవాడ-మచిలీపట్నం నేషనల్ హైవే విస్తరణ విషయంలో దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. పలు కీలక కూడళ్ల వద్ద పైవంతెనలు లేకుండానే జాతీయ రహదారిని విస్తరించేలా సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తుండటం ఆశ్చర్యం కలిగేలా ఉంది. విజయవాడ-మచిలీపట్నం మధ్య ప్రస్తుతమున్న రహదారి విస్తరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. అందుకు రూ.1,200 కోట్ల వ్యయమవుతుందని అంచనా. ఇందులో విజయవాడలో కానూరు సమీపంలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి దావులూరు దగ్గరలోని ఔటర్ రింగ్‌రోడ్డు వరకు 14 కిలోమీటర్లు ఇప్పుడున్న 4 వరుసలకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించనున్నారు. ఇంక ఔటర్ రింగ్‌రోడ్ నుంచి మచిలీపట్నం వరకు 44 కి.మీ. రహదారిని ఇప్పుడున్న 4 వరుసల స్థానంలో 6 వరుసలుగా విస్తరిస్తారు. దీనికి డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. అయితే ఇందులో విజయవాడలోని సిద్ధార్థ కళాశాల నుంచి దావులూరు వద్ద



ఓఆర్ఆర్ వరకు పలు కూడళ్లు ఉన్నాయి. తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, ఈడుపుగల్లు కూడళ్లు కీలకమైనవి. వీటివద్ద తప్పనిసరిగా పైవంతెనలు నిర్మించాలి. ఈ హైవేలో ప్రయాణించేవారికి ఇప్పటికే కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయి. అలానే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వంతెనల నిర్మాణంతోనే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**ఎన్‌హెచ్‌ఏఐ ఏం చేస్తోంది**
హైవే విస్తరణకు డీపీఆర్ ఈ నెల ఆఖరుకల్లా సిద్ధమైపోతుంది. ఇందులో తాడిగడప, పోరంకి, పెనమలూరు, గంగూరు, ఈడుపుగల్లు కూడళ్ల వద్ద పైవంతెనలకు ప్రతిపాదనలు లేకుండా సలహా సంస్థ డీపీఆర్ తయారుచేస్తోంది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు కూడా ఫ్లైఓవర్?ల కోసం ఒత్తిడి చేయడంలేదు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు వీటి గురించి సమాచారం కూడా లేదని తెలుస్తోంది.

**ఎంపీలు ముందుగా స్పందిస్తేనే**
హైవే విస్తరణ డీపీఆర్ సిద్ధమయ్యాక, ఎన్‌హెచ్‌ఏఐ ఉన్నతాధికారులు ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన తర్వాత పైవంతెనలు కావాలంటూ హడావిడి చేసినా ఎలాంటి ఉపయోగం ఉండదు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, ఉమ్మడి కృష్ణా జిల్లా ఎంపీలు స్పందించి ఆయా కూడళ్ల వద్ద పైవంతెనల గురించి శ్రద్ధ పెట్టాల్సి ఉంది. డీపీఆర్‌లో పైవంతెనలను చేర్చకుంటే హైవే విస్తరించినా నగర పరిధిలో ప్రయోజనం ఉండదు.

**63 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి**
విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63 కిలోమీటర్ల మేర ఉంది. ఇందులో అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు (%ఉ==%) కంకిపాడు-ఉయ్యూరు మధ్య చలివేంద్రపాలెం దగ్గరలో క్రాస్ అవుతుంది. అక్కడి నుంచి మచిలీపట్నం వరకు 44 కిలోమీటర్ మేర ప్రస్తుతం ఉన్న 4 వరుసల మార్గాన్ని 6 వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం వద్ద ఒంగోలు-కత్తిపూడి నేషనల్ హైవే 2 వరుసలుతో ఉంది. ఇందులో మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కిలోమీటర్లు 4 వరుసలుగా విస్తరిస్తారు. మాచవరం రైస్ మిల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కిలోమీటర్లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44 కిలో మీటర్లతో పాటు 3.7 కిలో మీటర్లు మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్‌హెచ్‌ఏఐ చేపడుతుంది. ఒంగోలు-కత్తిపూడి హైవేలో 4 కిలోమీటర్ల మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే విజయరమణారావు

**టీ మీడియా, అక్టోబర్ 23, పెద్దపల్లి బ్యూరో :**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఆరుగాలం పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని విజయ రమణారావు పేర్కొన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆదనపు కలెక్టర్ దాసరి వేణు తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల నమ్మి మోసపోకుండా పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మరో వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని, రైతులు ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు. అనంతరం పంటలకు సంబంధించిన మద్దతు ధర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీ వేణు, మార్కెట్ డీఎం ప్రవీణ్ కుమార్, మార్ఫెడ్ ఎగ్జిక్యూటివ్ మునవర్, కార్యదర్శి ప్రేమ్ కుమార్, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, తహసీల్దార్ జగదీశ్వరరావు, డీటీ శంకర్, విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తల్లి రామిడి రాధమ్మ మీర్జంపేటలో ఇటీవల మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.



## దళారులను నమ్మి మోసపోవద్దు

- పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 23, మెదక్ :**
దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించాలని మెదక్ పిఎసిఎస్ చైర్మన్ చిలుముల హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం మెదక్ మండల పరిధిలోని పేరూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ హనుమంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి ఏ గ్రేడ్ ధర 2,389, బి గ్రేడ్ ధర 2,369 కేటాయించడం జరిగిందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, అనిల్, శెకయ్య,బీరయ్య,,కుమార్ విఠల్ ,యేసు,యాదగిరి, కిరణ్,నాయకులు తదితరులు ఉన్నారు.



## పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా గంకిడి వెంకట రమణారెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 23, ధర్మారం:**
ధర్మారం మండలం పీఆర్‌టీయూ (టీఎస్) మండల అధ్యక్షుడిగా కటికనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గంకిడి వెంకట రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం ధర్మారం మండల కేంద్రంలో ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద పీఆర్‌టీయూ (టీఎస్) సర్వసభ్య సమావేశం ఆ సంఘం మండల అసోసియేట్ శ్రీనివాస చక్రవర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు పదవి కోసం ఎన్నిక చేపట్టారు. దీంతో హాజరైన ఉపాధ్యాయుల ఏకాభిప్రాయం మేరకు సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా వెంకటరమణ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ఎన్నికల పరిశీలకులుగా ముద్దసాని సతీష్, సురేంద్ర నాయక్, రమేష్ నాయక్ వ్యవహరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు దేవి రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి శ్రీనివాస్, చిల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. యూనియన్ నూతన మండలాధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటరమణారెడ్డిని ఈ సందర్భంగా సన్మానించి అభినందించారు.

## పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్

- విద్యార్థులకు అవగాహన

**టీ మీడియా, అక్టోబర్ 23,గన్నేరువరం:**
పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులకు పోలీస్ శాఖ కార్యకలాపాలు, నేరాల నివారణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## 1000 కి.మీ. ఛేజ్ చేసి 500 కిలోల గంజాయి పట్టివేత

**టీ మీడియా, అక్టోబర్ 23 ,హైదరాబాద్ బ్యూరో :**
ట్రక్కులో 500 కిలోల గంజాయిని తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో తెలంగాణ ఈగల్? టీం అప్రమత్తమైంది. ఈ బృందం పట్టు వదలకుండా 1000 కి.మీ. వెంటాడి గంజాయి తరలిస్తున్న ట్రక్కును చాకచక్యంగా పట్టుకుంది. దీపావళి రోజు ఈగల్? బృందం నిర్వహించిన ఈ ఆపరేషన్? విజయవంతంగా ముగిసింది. ఈగల్? టీం తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)ల్లో నుంచి ఉత్తర్?ప్రదేశ్?లోని వారణాసికి భారీ ఎత్తున గంజాయి సరఫరా కానుందని ఈగల్? టీంకు పక్కా సమాచారం అందింది. ఈ క్రమంలో ఈగల్? ఖమ్మం రీజనల్? నార్కొటిక్? కంట్రోల్? సెంటర్ ?(ఆర్?ఎన్?సీసీ) ఇన్?స్పెక్టర్? రామ్?కుమార్?, ఎస్సై రవిప్రసాద్? నేతృత్వంలోని బృందం రంగంలోకి దిగింది. ఈ నెల 20న రాత్రి 9.30 గంటలకు లారీని తరలిస్తారనే సమాచారం రావడంతో అప్రమత్తమైంది. ఏవోబీ సరిహద్దుల్లోకి వెళ్లి పట్టుకోవాలని ఈగల్? పథకం రచించింద



**రామహేంద్రవరం నుంచి ఈగల్? టీం ఛేజింగ్?**
ఒడిశా రాష్ట్రం మల్కాన్?గిరి జిల్లా పరిధిలో నుంచి ట్రక్కు వస్తోందనే సమాచారంతో ఈ నెల 19న ఆ మార్గంలో మాటు వేసింది. రాజమహేంద్రవరం నుంచి ఈగల్? బృందం ఛేజింగ్? ప్రారంభమైంది. అయితే వాహనం అనూహ్యంగా దారి మళ్లించడం, తెలంగాణ మీదుగా కాకుండా బిజూ ఎక్స్?ప్రెస్?వే మీదుగా పయనించింది. అయినా సరే ఈగల్? బృందం వదలిపెట్టకుండా ఎన్సీబీతో సమన్వయం చేసుకుంటూ లారీని వెంబడించారు. ఈ నెల 21న ఝార?ండ్?లోని రాంచి-రావుర్కెలా మార్గంలోని సిమ్?దేగా వద్ద ట్రక్కును అడ్డుకున్నారు. అందులో రహస్యంగా దాచిన 500 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుంది. ట్రక్కు డ్రైవర్? నసీమ్ కమ్రుద్దీన్?(30)ను అరెస్టు చేశారు. అతడిది హరియాణా రాష్ట్రం అని, ఆ రాష్ట్రానికి చెందిన ముస్తాక్? ఖాన్?, ఆరిఫ్? ప్రస్తుతం ఉత్తర్?ప్రదేశ్? వారణాసిలో ఉంటున్నారని వారికి అప్పగించేందుకే గంజాయిని తీసుకెళ్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తమ బృందం నిద్రాహారాలు మాని ట్రక్కును పట్టుకుందని టీజీ న్యాబ్? డైరెక్టర్? సందీప్? శాండిల్యా చెప్పారు. దీపావళి చేసుకోకున్నా, అంతకుమించిన ఆనందాన్ని దక్కించుకుందని ఆయన ప్రశంసించారు.

**ఈగల్? టీం మరో ఆపరేషన్?**
ఇదే నెలలోనే ఈగల్? టీం విశాఖపట్టణం నుంచి మహారాష్ట్రలోని సోలాపూర్? వెళ్తున్న కోణార్క్? ఎక్స్?ప్రెస్? ఏసీ కోచ్?లో 17 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుంది. ఈ క్రమంలో ఇద్దరు విద్యార్థినుల నుంచి రైల్వే పోలీసులు రూ.4.4 లక్షలు విలువైన ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్?స్టాగ్రామ్? ద్వారా పరిచయం పెంచుకున్న మాదక ద్రవ్యాల స్మగ్లర్? ద్వారా వీరు గంజాయిని రవాణా చేస్తున్నారని దర్యాప్తులో తేలింది.

**మత్తు నివారణకు సరికొత్త ఏఐ టూల్స్?**
తెలంగాణలో మత్తు దందాను అరికట్టేందుకు ఈగల్? టీం ఏఐ టూల్స్?ను సిద్ధం చేసింది. సహాయ్?, షీల్డ్? పేరుతో తెలంగాణ ఈగల్? వెబ్?సైట్?లో పెట్టింది. పౌరులు డ్రగ్స్? గురించి ఏ తరహా సమాచారం అయినా ఇందులో పంచుకునేలా రూపొందించారు. సహాయ్?.ఏఐలో డ్రగ్స్ నియంత్రణ, పోలీసులకు సమాచారం ఇవ్వడం తదితర అంశాల గురించి సమాధానం ఇస్తుంది. మరోవైపు షీల్డ్? పేరుతో రూపొందించిన ఏఐ టూల్?తో అనుమానాస్పద పరిస్థితులు ఉంటే ఎక్కువ ప్రమాద స్థాయి, లేకపోతే ముప్పు తక్కువగా ఉన్నట్లు ఇది గుర్తిస్తుంది. ఇక్కడ ఎవరిని సంప్రదించాలో ఫోన్? నంబరు కూడా తెరపై ప్రత్యక్షం అవుతుంది.

## ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలుపెంచాలి

- జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్

**టీ మీడియా, అక్టోబర్ 23, గద్వాల :**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. ఇటిక్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. ఓపీ, ఐపీ రోగుల వైద్య సేవలు మరింత మెరుగ్గా పరచాలని తెలిపారు. ఆసుపత్రుల్లో వంద శాంతం నార్మల్ డెలివరీలుచేయాలన్నారు. గర్భిణీలకు అవగాహన కల్పించి, అవసరమైన ఐరన్, కాల్షియం టాబ్లెట్లు సమయానికి అందించాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న గర్భిణీలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీల పల్స్ ె ం ట
చెకప్,స్కానింగ్సమయానికిజరిగేలాచూసి,వారినిసమయానికిప్ర
ాథమికఆరోగ్యకేంద్రాలకువస్తూఉండేలాప్రోత్సహించాలన్నారు.




అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వలను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. బేబీ వార్మ్, స్టెరిలైజేషన్ పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. గ్రామాల్లో 30 సంవత్సరాలకు పైబడిన వారిని గుర్తించి వారిలో లో బీపీ, షుగర్ లాంటి వ్యాధులను గుర్తించి అవసరమైన మందులు అందజేయాలన్నారు. అనంతరం తహసీల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్రప్ప, డాక్టర్ అనిరుధ్, రెవిన్యూ, వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న జిల్లెల ఆదిత్యారెడ్డి

**టీ మీడియా ,అక్టోబర్ 23, పెబ్బేరు:**
గురువారంపెబ్బేరు మండలంలోని వై శాఖపురం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ నివాసంలో వారి కుమార్తె బర్తడే వ్రతం నిర్వహించడం జరిగింది వారి ఆహ్వానం మేరకు వ్రతంలో పాల్గొన్న వనపర్తి నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ దైవం ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు మాజీ ఎంపీ టిసి సభ్యులు మన్యం తోమాలపల్లి కృపాకర్ రెడ్డి వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ఎం.దేవన్న యాదవ్ పాతపల్లి చంద్రశేఖర్ గ్రామ నాయకులు తిరుపతయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కమీషన్లపై ఆధారాలున్నయ్

- కేంద్ర మంత్రి బండి సంజయ్

**టీ మీడియా, అక్టోబర్ 23 , హైదరాబాద్ :**
కాంగ్రెస్ మంత్రులు, నాయకులు కమీషన్లు తీసుకుంటున్నారని, ఎంత బిల్లుకు ఎంత పర్సంటేజీ తీసుకుంటున్నారో ఆధారాలు ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన నల్లకుంటలో శంకరమఠ్‌ను సందర్శించిన అనంతరం మీడియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లకు అలవాటు పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు కమీషన్లు పంచుకోవడంలో కొట్లాడుకుంటారని మండిపడ్డారు. అయితే, కాంగ్రెస్ నాయకుల కమీషన్లపై ఆధారాలు ఉంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నెటిజన్లు బండి సంజయ్‌ను ప్రశ్నిస్తున్నారు. 'అవినీతి జరుగుతుంటే ఈడీ, సీబీఐతో విచారణ ఎందుకు చేయించడంలేదు? ఆధారాలున్నా చర్యలు తీసుకోవడం లేదంటే మీకు ఎంత కమీషన్ ముడుతున్నది? అని నిలదీస్తున్నారు.



## తహసీల్దార్ ని కలసిన కాంగ్రెస్ నేతలు

**టీ మీడియా, అక్టోబర్ 23,మేడ్చల్:**
దుండిగల్ గండిమైసమ్మ మండ`లానికి నూతనంగా బదిలీ అయి వచ్చిన దుండిగల్ గండిమైసమ్మ తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి ని కార్యాలయంలో గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిసిన దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు ఎం డి అక్బర్ బాయ్ దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సాదు యాదవ్ జి.సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.



# మూసీ వంతెనలకు మోక్షం ఎప్పుడో.. ?

## మరోసారి వరద వస్తే అంతే సంగతులు!

**టీ మీడియా , అక్టోబర్ 23 , హైదరాబాద్ :**

మూసీ నది దిగువకు వెళ్లే కొద్దీ వంతెనల పరిస్థితి మరింత ప్రమాదంలో పడుతోంది. వరద ఉద్ధృతి ఒక కారణమైతే వాటిపై పర్యవేక్షణ కొరవడటం మరో కారణం. ఇందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వంతెనలు. నిత్యం లక్షలాది వాహనాల రాకపోకలు ఈ వంతెనలపై సాగుతుంటాయి. ఇటీవల వరదలకు చాదర్‌ఘాట్ చిన్న వంతెన దెబ్బతినగా మూసారాంబాగ్ వంతెన పూర్తిగా మూసివేసే పరిస్థితి తలెత్తింది. ఇప్పుడు ఏకంగా మూసారాంబాగ్ పాత వంతెనను కూల్చివేస్తున్నారు. మరీ ఎందుకిలా? వంతెనలను కాపాడుకునే ప్రయత్నం, కొత్త వంతెనల నిర్మాణాలకు మార్గమే లేదా? మూసీ నదిలో వరద ప్రవాహం పెరిగినప్పుడల్లా వాహనదారులు ఇబ్బందులు పడాల్సిందేనా?

**కొట్టుకుపోయిన గ్రిల్స్**

మూసీనది వంతెనల్లో చాదర్‌ఘాట్ వద్ద ఉన్నవి చాలా కీలకం. శతాబ్దాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జ్‌లపై వాహనాల రాకపోకలు నిరంతరం కొనసాగుతుంటాయి. ఇటీవల వచ్చిన వరదలను తట్టుకొని పాత వంతెన నిలబడగా దాని పక్కనే ఉన్న లో లెవెల్ వంతెన మాత్రం ఊగిసలాడింది. వరద ఉద్ధృతికి వంతెన గ్రిల్స్ కొట్టుకుపోయాయి. అక్కడ కొత్త వంతెన నిర్మించాలని ఏళ్లుగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న కార్యాచరణకు నోచుకోవడం లేదు.

**ఆగిపోయిన వంతెన నిర్మాణం**

హైదరాబాద్ నగరం మధ్యన 55 కిలోమీటర్ల పొడవున ప్రవహించే మూసీపై శతాబ్దాల కిందట నిర్మించిన వంతెనల పరిస్థితి ఇది. అవి ప్రస్తుత అవసరాలకు సరిపోవట్లేదు. కొన్ని ప్రమాదకరంగా మారాయి. ఈ నేపథ్యంలో పురపాలక శాఖ మూసీపై 545 కోట్ల రూపాయలతో 15 చోట్ల



వంతెనలు నిర్మించాలని జీహెచ్?ఎంసీ, హెచ్?ఎండీఏ, హెచ్?ఆర్?డీసీఎల్?, కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను రెండేళ్ల కిందట ఆదేశించింది. 2023లో హెచ్?ఆర్?డీసీఎల్ 2 వంతెనలకు టెండర్లు పిలిచింది. ఇతర సంస్థలు సైతం టెండర్లు పిలవడానికి సిద్ధమయ్యాయి. జీహెచ్?ఎంసీ ఆధ్వర్యంలో 7, జీహెచ్?ఎంసీ ఆధ్వర్యంలో 4, హెచ్?ఆర్?డీసీఎల్ 3 ప్రాంతాల్లో, కుస్సాడ్ ఒకటి చొప్పున వంతెన నిర్మించాల్సి ఉండగా అవన్నీ అర్ధాంతరంగా ఆగిపోయాయి.

**నిత్యం ట్రాఫిక్ సమస్య**

హైదరాబాద్ రహదారుల అభివృద్ధి సంస్థ కూడా 12.88 కోట్లతో సన్ సిటీ–చింతల్‌మెట్ ప్రాంతాల మధ్య ఒకటి, పీర్జాదిగూడ వద్ద మూసీపై 40.02 కోట్లతో మరో వంతెన నిర్మాణానికి టెండరు నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు గుత్తేదారును ఖరారు చేసింది. ఇది హైలెవల్ బ్రిడ్జి కావడంతో నాగోల్–పీర్జాదిగూడ మధ్య 5 నుంచి 8 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని నిర్ణయించారు. పనులూ మొదలుపెట్టారు. నాగోల్ బండ్లగూడ నుంచి మూసీ వరకు 100 అడుగుల వెడల్పుతో 2 కిలోమీటర్ల పొడవున లింకు రోడ్డును నిర్మించారు.అలాగే పీర్జాదిగూడ వైపు దాదాపు అర కిలోమీటర్ల పొడవున భారీ ర్యాంపు నిర్మాణం చేపట్టారు. 50% పనులు పూర్తయ్యాయి. ఈలోగా ప్రభుత్వం మారడం, మూసీ పునర్జీవనం పేరుతో కొత్తగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ఆదేశాలతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పనులు ఆపేయాలని హైదరాబాద్ రహదారుల అభివృద్ధి సంస్థకు సూచించింది. ఫలితంగా ఇప్పుడు రహదారిపై పిచ్చిమొక్కలు మొలిచి అధ్వాన్నంగా తయారైంది. అలాగే సన్ సిటీ– చింతల్ మెట్ ప్రాంతాల మధ్య వంతెన పనులు 20% చేసి ఆపేశారు. దీంతో ఆ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ సమస్య తప్పడం లేదు.

### డీపీఆర్‌లు సిద్ధం

ప్రభుత్వ ఆదేశాలతో హెచ్?ఆర్?డీసీ,ఎంఆర్?డీసీఎల్? తీసుకున్న నిర్ణయంతో మూసీ నదిపై నిర్మించాల్సిన 14 వంతెనలతో పాటు మూసారాంబాగ్ వద్ద నిర్మాణం చేపట్టిన వంతెనా మధ్యలోనే ఆగిపోయింది. కోట్లాది రూపాయలతో చేపట్టిన వంతెనల పనులు మూసీ నది పునర్జీవ ప్రణాళికలతో అర్ధాంతరం గా నిలిచిపోయాయి. 17 పాత వంతెనలు, 12 కాజ్‌వేల పటిష్టత, పునర్నిర్మాణం కోసం అధ్యయనం చేసిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆ నివేదికల ఆధారంగా డీపీఆర్?లు సిద్ధం చేస్తోంది. ఐతే పాత వంతెనల పునరుద్దరణ, కొత్త వంతెనల నిర్మాణం ఎప్పుడనేది ప్రశ్నార్థకరంగానే ఉందని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు చెబుతున్నారు.



## బాలికపై లైంగికదాడి కేసు

- చెరువులో దూకిన నిందితుడు

**టీ మీడియా , అక్టోబర్ 23 , తుని :**

కాకినాడ జిల్లా తునిలో మనవరాలు వయస్సు బాలికపై లైంగికదాడి యత్నం కేసులో నిందితుడు చెరువులో శవమై తేలాడు. బుధవారం రాత్రి మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చడానికి తీసుకెళ్తుండగా నిందితుడు తాటిక నారాయణరావును తుని కోమటిచెరువులో దూకేశాడు. దీంతో గురువారం ఉదయం గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా మృతదేహం లభించింది. నారాయణరావుని పోలీసులు బుధవారం సాయంత్రం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే అర్ధరాత్రి పూట రహస్యంగా నిందితుడిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు తీసుకెళుతుండగా.. వాష్‌రూమ్‌కి వెళ్తామంటే వాహనం ఆపామని, ఆ సమయంలో చెరువులోకి దూకేశాడని పోలీసులు చెప్పారు. అయితే నారాయణ రావు పారిపోవాలని చూశాడా లేదా ఆత్మహత్య చేసుకున్నాడా? అనే విషయం తెలాల్సి ఉంది.కాగా, టీడీపీ నాయకులు తాటిక నారాయణరావు తుని రూరల్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమెను హాస్టల్ నుంచి బయటకు తీసుకొచ్చి, హంసవరం సపోట తోటలోకి తీసుకెళ్లాడు. ఆమెను అసభ్యంగా తాకుతూ అత్యాచారానికి యత్నించాడు. ఇంతలో నారాయణ రావు బాగోతాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే బాలికను రక్షించారు. ఈ ఘటనపై నారాయణరావును స్థానికులు నిలదీయగా.. మూత్ర విసర్జన కోసం బాలికను అక్కడకు తీసుకొచ్చానని నారాయణ రావు బుకాయించాడు. అయినప్పటికీ స్థానికులు గట్టిగా అడగడంతో నారాయణరావు రివర్స్‌లో బెదిరింపులకు దిగాడు. నేనెవరో తెలుసా.. టీడీపీ కౌన్సిలర్‌ను .. నన్ను ప్రశ్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

# అకౌంట్‌కు నలుగురు నామినీలు




- నవంబరు 1 నుంచి అమల్లోకి

**టీ మీడియా , అక్టోబర్ 23 , ఢిల్లీ బ్యూరో :**

బ్యాంకు అకౌంట్ల నామినీ అంశంపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఖాతాదారుడికి నామినీగా ఒకరిని మాత్రమే ఎంచుకునే అవకాశం ఉండేది. అయితే నవంబరు నుంచి ఒక బ్యాంకు ఖాతాదారుడు నలుగురు నామినీలను ఎంచుకునే అవకాశం కలగనుంది. క్లెయిమ్ సెటిల్‌మెంట్ల కోసం బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకత తెచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. నామినీలకు సంబంధించి బ్యాంకింగ్ చట్టంలో తెచ్చిన సవరణలు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. బ్యాంకింగ్ సవరణ చట్టం 2025ను ఏప్రిల్ 15నే నోటిఫై చేశారు. బ్యాంకింగ్ చట్టాల్లో పారదర్శకత కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం- 1934, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం- 1949, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం- 1955, బ్యాంకింగ్ కంపెనీల (సముపార్జన, బదిలీ అండర్‌టేకింగ్స్) చట్టం- 1970 ఇలా దాదాపు 19 సవరణలు చేసింది కేంద్రం.నలుగురు నామినీలను ఒకేసారి లేదా ఒకరి తర్వాత ఒకరిని పెట్టుకోనే అవకాశంసవరణల ప్రకారం బ్యాంకు ఖాతాదారుడు నలుగురు నామినీలను ఒకేసారి లేదా ఒకరి తర్వాత ఒకరిని పెట్టుకోవచ్చు. డిపాజిటర్లు కూడా తమ ఇష్టాన్ని బట్టి ఇదే పద్ధతిలో నామినీలను ఎంచుకోవచ్చు. డిపాజిటర్లు తన నలుగురు నామినీల్లో ఎవరికి ఎంత వాటా ఇచ్చి క్లెయిమ్ సెటిల్ చేయాలో ముందే పేర్కొనవచ్చు. సెఫ్టీ లాకర్లలో దాచుకునే వస్తువులు, పత్రాలకు సంబంధించి వరుస క్రమంలో ఉన్న నామినీలను మాత్రమే అనుమతిస్తారు. నామినీల్లో ముందు పేర్కొన్న నామినీ చనిపోతేనే తర్వాతి స్థానంలో ఉన్న నామినీకి ఆపరేట్ చేసే అవకాశం దక్కుతుంది. ఈ నిబంధనలు డిపాజిటర్లు తనకు నచ్చినట్లు నామినీలను ఎంచుకునే అవకాశం ఇస్తాయని కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. తద్వారా క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లో ఏకరూపత, పారదర్శకత, సమర్థత ఉంటాయని పేర్కొంది.

### నామినీ ఫోన్ నంబర్, ఇ-మెయిల్ వివరాలు

అంతకుముందు బ్యాంకు ఖాతాదారులు ఒక్కో ఖాతాకు నలుగురిని నామినీలుగా నియమించుకునే అవకాశం కల్పించే బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీని ప్రకారం నగదు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల సమయంలో నామినేషన్ వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. ఇలా నామినీ వివరాల సేకరణ సమయంలో వారి ఫోన్ నంబర్, ఇ-మెయిల్ వివరాలు కూడా సేకరించాలని ఆర్‌బీఐ సూచించింది. ఇందుకోసం బ్యాంకింగ్ కంపెనీస్ (నామినేషన్) రూల్స్, 2025ను సవరించారు.

### బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించడమే లక్ష్యం

ఆర్థికరంగంలో ముఖ్యంగా బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించే ఉద్దేశంతో ఆర్‌బీఐ ఆ దిశగా వివరాలు సేకరించాలని భావిస్తోంది. నామినీ చిరునామా, అకౌంట్ హోల్డర్ వివరాలు మారినా నామినీల వివరాలు సేకరించడం ద్వారా సమాచారం చేరవేయడం సాధ్యమవుతుందని సంబధిత అధికారులు చెప్పారు. తాము తెరిచిన పొదుపు, కరెంట్ ఖాతాలను ఏవో వ్యక్తిగత కారణాల వల్ల కొనసాగించలేకపోవడం, కాలవ్యవధి దాటినాడిపాజిట్లనుఉపసంహరించకపోవడం, ఆ ఖాతాలను మూసివేయకపోవడం, ఖాతాదారులు మరణిస్తే, చట్టబద్ధ వారసులు లేదా నామినీలు ఈ డిపాజిట్లను తీసుకోవడానికి ముందుకురాకపోవడం వల్ల ఇలాంటి 'క్లెయిమ్ చేయని డిపాజిట్ల సమస్య తలెత్తుతోంది. సాధారణంగా పదేళ్లపాటు ఉండే ఈ నగదును బ్యాంకులు ఆర్‌బీఐకి బదిలీ చేయాల్సి ఉంటుంది. దీన్ని తగ్గించే దిశగా ఆర్‌బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

# పోలవరం నిర్వాసిత కుటుంబాలకు రూ.1,100 కోట్ల చెల్లింపులు

**టీ మీడియా , అక్టోబర్ 23 , అమరావతి :**

పోలవరం ప్రాజెక్టు పునరావాసం పనులు వేగవంతానికి మరో ముందడుగు పడింది. ప్రాజెక్టు పూర్తికి ప్రధాన అడ్డుగా ఉన్న పునరావాసం సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం రూ.1,100 కోట్లను పోలవరం సింగిల్ నోడల్ ఖాతాకు జమచేసింది. ఖజానాలో సొమ్ములు సిద్ధం చేసుకుని ఆ మేరకు త్వరలో చెల్లింపులు చేపట్టనున్నారు. ఈ నిధులతో పునరావాస కాలనీల్లో ఇళ్ల నిర్మాణం, భూమి కొనుగోలు, గుత్తేదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులు చేపట్టనున్నారు.

**తొలిదశ పునరావాసానికి అడుగులు**

ప్రాజెక్ట్ తొలి దశను 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రాజెక్టులో 45.72 మీటర్ల ఎత్తున నీళ్లు నిలబెట్టేందుకు అవసరమైన స్థాయిలో నిర్మాణాలన్నీ 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయనున్నారు. అయినప్పటికీ 41.15 మీటర్లకి నీళ్లు నిలబెట్టేందుకు అవసరమైన మేర మాత్రమే పునరావాస పనులు చేపట్టనున్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాక 2007లో తొలిసారి భూసేకరణ జరిపారు. అప్పట్లో ఉమ్మడి రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో 7 మండలాలు, పశ్చిమగోదావరి జిల్లాలో పోలవరం, తూర్పు గోదావరి జిల్లాలోని దేవీపట్నం మండలాలను నిర్వాసిత ప్రాంతాలుగా గుర్తించారు. పోలవరం, దేవీపట్నం మండలాల్లో ప్రాజెక్టు నిర్మాణ పనులకు అవసరమైన మేర భూసేకరణ, పునరావాసం



మినహా మిగిలిన ప్రాంతాల్లో పెద్దగా పునరావాస చర్యలు అమలు కాలేదు. 2007 తర్వాత 2017లో మరోసారి భూసేకరణ చేశారు. ఆ తర్వాత పునరావాసం మళ్లీ పడకేసింది. గత జగన్ ప్రభుత్వంలో పునరావాసం మాట పూర్తిగా మరుగునపడింది. 5 ఏళ్లలో కేవలం గొమ్ముగూడెం గ్రామానికి తప్ప వందల ఆవాసాలకు పునరావాసం జాడే లేదు. కూటమి అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల కష్టాలు తీర్చే ప్రయత్నాలు ప్రారంభించింది. 2024లో పునరావాస ప్యాకేజీ కింద రూ.104 కోట్లు జమ చేశారు. మళ్లీ ఇప్పుడు రూ.1,100 కోట్లు పునరావాస కార్యక్రమాల చెల్లింపులకు సిద్ధమయ్యాయి.

**ప్రణాళిక సిద్ధం చేసిన ప్రభుత్వం**

తొలిదశ పునరావాసంలో భాగంగా 41.15 మీటర్ల స్థాయికి నీళ్లు నిలబెట్టేందుకు వీలుగా 1,00,099 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా 91156 ఎకరాల సేకరణ పూర్తయింది. ఇంకా 8943 ఎకరాలు సేకరణ పెండింగ్‌లో ఉంది. మొత్తం 38,060 నిర్వాసిత కుటుంబాలను తరలించాల్సి ఉండగా ఇప్పటి వరకు 14,371 కుటుంబాల తరలింపు పూర్తి అయింది. మరో 23,689 కుటుంబాలను తరలించాలి. ఇందులో 2026 మార్చి నాటికి 6575 కుటుంబాలు 2027 మార్చి నాటికి 17,114 కుటుంబాలను తరలించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. మొత్తం 38,060 నిర్వాసిత కుటుంబాలకు గానూ ఇంతవరకు 19,953 కుటుంబాలకే పునరావాస ప్యాకేజీ అందించారు. మరో 18,107 కుటుంబాలకు ఈ ప్యాకేజీ అందించాల్సి ఉంది. 34,360 కుటుంబాలు ప్రభుత్వమే ఇల్లు కట్టి ఇవ్వాలని కోరగా 15,439 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరో 18,921 గృహాలు నిర్మించాల్సి ఉంది.ప్రస్తుతం 771 నిర్వాసిత కుటుంబాలకు పునరావాస ప్యాకేజీ కింద రూ.71.06 కోట్లు చెల్లించాల్సి ఉంది. 10,701 ఇళ్ల నిర్మాణంతో పాటు గిరిజనులకు సాగు కోసం సిద్ధం చేసిన 4139 ఎకరాల భూమికి రూ.828 కోట్లు చెల్లించాల్సి ఉంది. కాలనీలు నిర్మించిన గుత్తేదార్లకు బకాయిలు రూ.208.48 కోట్లు కలిపి మొత్తం రూ.1107.54 కోట్లు చెల్లించాల్సి ఉంది.



## ఇందిరమ్మ పనులు చేపట్టుకోవాలి

**టీ మీడియా, అక్టోబర్ 23,పెగడపల్లి:**

ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టుకోవాలని పెగడపల్లి ఎంపీడీవో శశికుమార్ రెడ్డి పేర్కొన్నారు. పెగడపల్లి మండలంలోని నామాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ఆయన గురువారం పరి శీలించారు. ఈ సందర్భ ంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు నిర్మాణ పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు విషయంలో ప్రభుత్వ పరంగా ఎలాంటి జాప్యం ఉండదని తెలిపారు.నిర్మాణ పనులకు సంబంధించి విడుతలవారీగా బిల్లుల మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు త్వరగా నిర్మాణ పనులు చేపట్టుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మ్యాకవెంకయ్యపల్లి లో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అలాగే గ్రామానికి చెందిన వన నర్సరీని ఎంపీడీవో పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ లబ్ధిదారులతో సమీక్ష

**టీ మీడియా, అక్టోబర్ 23, ఆత్మకూరు :**


అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ లబ్ధిదారులు ఆత్మకూరు లో త్వరగా ఇల్లు కట్టుకోవాలని లబ్ధిదారులతో మరియు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎండి రహమతుల్లా, మండల అధ్యక్షులు ఆర్ పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శీను మున్సిపల్ కమిషనర్ శశిధర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేసుకున్న వారికి విడుదలవారీగా బిల్లులు మంజూరు అవుతున్నాయి కాబట్టి మంజూరైన వారు ఇంటి నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మొగలి గంగాధర్ గౌడ్, పుల్లరి గణేష్ ముదిరాజ్, రవికాంత్, గంగాధర్ మన్యం,షబ్బీర్, కలీం,బుచ్చన్న, గాలి పంపు శీను, అన్వర్, జహంగీర్, అశోక్, నరసింహ, మహేష్, శాలం భాష, అంజి మరియు మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దంచికొడుతున్న వర్షాలు

## కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

**టీ మీడియా , అక్టోబర్ 23 , అమరావతి :**

తీవ్ర అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఫ్లాష్ ఫ్లడ్స్‌పై వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించింది. తీరప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్దేశించింది.నెల్లూరు జిల్లాను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఏరులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. సోమశిల, కండలేరు జలాశయాలు నిండు కుండలను తలపిస్తున్నాయి. వర్షాలపై మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు.



పటిష్టమైన భద్రతా చర్యలు

వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశునష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. భారీ వర్షాలకు నెల్లూరు నగర వాసులు ఇబ్బందులు పడకుండా కార్పొరేషన్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. కాలువలపై ఆక్రమణలు తొలగించి వరద నీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు.భారీ వర్షాలకు బాపట్ల జిల్లాలో చెరువుల కట్టలు తెగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్ నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీర ప్రాంత మండలాల అధికారులు గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను సురక్షితంగా వారి స్వస్థలాలకు చేర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని సూచించారు. కుండపోతగా కురుస్తున్న వర్షాలకు ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురంలోని భైరవకోన జలపాతం కొత్త అందాలను సంతరించుకుంది. ఎత్తైన కొండల నుంచి జలపాతం పరవళ్లు తొక్కుతూ, వాగును తలపించే విధంగా దిగువ భాగాన ఉన్న శ్రీత్రిముఖ దుర్గాభాదేవి అమ్మవారి పాదాలను తాకుతూ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. పర్యాటకులు జలపాతం సమీపానికి వెళ్లకుండా అధికారులు ఆంక్షలు విధించారు.రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు కడప జిల్లా వల్లూరు పీహెచ్?సీ పైకప్పు, గోడల నుంచి నీరు లీకవుతోంది. వర్షపు నీరు లోపలికి రావడంతో ఆస్పత్రి సిబ్బందితో పాటు రోగులూ ఇబ్బందులు పడుతున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో లక్షలు ఖర్చు పెట్టి మరమ్మతులు చేయించినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు**

అల్పపీడన ప్రభావంతో రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. దుబాయ్ పర్యటనలో ఉన్న మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో పరిస్థితులపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో బలహీనంగా ఉన్న రోడ్లకు గండ్లు పడి, కోతకు గురయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాలు ఫ్లాష్ ఫ్లడ్?కు గురయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన క్రమంలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫ్లాష్ ఫ్లడ్స్‌తో నదులు, కాలువలు, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం పొంచి ఉందని ప్రజలను అప్రమత్తం చేసేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా కల్వర్టులు కూలితే ప్రజా రవాణాకు అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే మినహా రోడ్లపైకి రావొద్దని సూచించారు.